


మంటల్లో దగ్ధమైన కారు

గుర్తు తెలియని ఓ కారు దగ్ధమైంది. ఈ ఘటన జిల్లేడ్ చౌదరిగూడ మండలం పెద్దఎల్కిచర్ల శివారులో చోటు చేసుకుంది. 8లో▸



సాగుబడికి కొత్త ఒరవడి

వ్యవసాయశాఖ సాగులో వినూత్న పద్ధతులకు శ్రీకారం చుట్టింది. సుస్థిర వ్యవసాయం లక్ష్యంగా అడుగులు వేసేందుకు సిద్ధమైంది. 8లో▸



పెళ్లి రోజే విషాదం

పెళ్లి రోజున కుటుంబంతో దైవదర్శనానికి వెళ్లారు. కోనేరులో ఈత కొడుతున్న వ్యక్తి ఒక్కసారిగా నీటమునిగి గల్లంతయ్యాడు. 8లో▸

న్యూస్‌రీల్

వడ్ల రమేష్‌కు విశ్వకర్మ లెజెండరీ జాతీయ అవార్డు



అవార్డు అందుకుంటున్న వడ్ల రమేష్

షాద్‌నగర్: పట్టణానికి చెందిన కళాకారుడు వడ్ల రమేష్ విశ్వకర్మ లెజెండరీ జాతీయ అవార్డును అందుకున్నారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి విశ్వకర్మ లెజెండరీ జాతీయ అవార్డులను అందజేశారు. విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ వ్యవస్థాపకుడు విశ్వనాథుల పుష్పగిరి ఆచార్య చేతుల మీదుగా వడ్ల రమేష్ అందుకున్నారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. అవార్డు అందుకోవడంపై పలువురు ఆయనను అభినందించారు.

ప్రశాంతంగా సివిల్స్ ప్రిలిమినరీ

సాక్షి, సిటీబ్యూరో: యూపీఎస్సీ ఆధ్వర్యంలో సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షలు ప్రశాంతగా జరిగాయి. 99 కేంద్రాల్లో ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లుగా పరీక్షలు నిర్వహించారు. నగరంలో మొత్తం 45,611 మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా ఉదయం 27,458 మంది హాజరయ్యారు. 18,153 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం పరీక్షకు 27,132 మంది హాజరు కాగా 18,479 మంది గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను కలెక్టర్ అమయ్‌కుమార్ పరిశీలించారు.

'నీట్'పై బాలికలకు ఉచిత అవగాహన



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీ రంజిత్ రెడ్డి

సాక్షి, సిటీబ్యూరో: జాతీయ స్థాయిలో నిర్వహించే నీట్ పరీక్షలో మొదటి ప్రయత్నంలోనే ఎలా విజయం సాధించాలనే అంశంపై బాలికలకు వచ్చే నెల 3, 4, 5 తేదీల్లో ఉచిత అవగాహన తరగతులు నిర్వహిస్తున్నట్లు మెటామైండ్ అకాడమీ డైరెక్టర్ మనోజ్ కుమార్ తెలిపారు. ఆదివారం నీట్‌పై ఉచిత అవగాహన సదస్సు పోస్టర్‌ను చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రత్యేకంగా బాలికల కోసం ఉచిత హాస్టల్ వసతితో మొదటి 120 మందికి తరగతులు నిర్వహిస్తామన్నారు. నీట్ సాధనలో ఎదురయ్యే సవాళ్లు, మెంటార్‌షిప్, టెస్ట్ సిరీస్ తదితర నూతన ప్రిపరేషన్ విధానం ద్వారా నీట్‌లో విజయం ఎలా సాధించాలో వివరిస్తామన్నారు. నీట్ ర్యాంకర్లు, సీనియర్ అధ్యాపకులు, విషయ నిపుణులు పాల్గొనే ఈ సదస్సులో విలువైన సూచనలు సలహాలు అందజేస్తామన్నారు. డాక్టర్లు కావడమే లక్ష్యంగా ఉన్న తెలుగు రాష్ట్రాల్లోని ఇంటర్ బైపీసీ పూర్తి చేసిన బాలికలు సదస్సును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సదస్సుకు వచ్చేవారు ముందస్తుగా 85229 58575, 70322 64910 నంబర్లకు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన సూచించారు.



కబడ్డీ పోటీలో తలపడుతున్న మహిళా క్రీడాకారులు



రంగారెడ్డి జిల్లా కబడ్డీ జట్టుతో కరచాలనం చేస్తున్న తెలంగాణ రాష్ట్ర బ్రీవరేజెస్ చైర్మన్ గజ్జెల నాగేష్



వాలీబాల్ పోటీలో తలపడుతున్న క్రీడాకారులు

సీడ్.. ఫ్రాడ్



- జిల్లాలో గుట్టుగా నకిలీ విత్తనాల విక్రయం
- చేవెళ్ల, షాబాద్, షాద్‌నగర్, ఆమనగల్లు కేంద్రంగా అమ్మకాలు
- బీటీ-3 విత్తనాల పేరుతో బురిడీ కొట్టిస్తున్న వ్యాపారులు
- తక్కువ ధరకు వస్తున్నాయని కొని మోసపోతున్న రైతులు
- పోలీసుల తనిఖీల్లో వెలుగు చూస్తున్న అక్రమ దందా



ఇటీవల షాబాద్‌లో నిర్వహించి తనిఖీలో పట్టుబడిన నకిలీ విత్తనాలు

సాక్షి, రంగారెడ్డిజిల్లా: ఉమ్మడి జిల్లాకు చెందిన ఓ ఫెర్టిలైజర్ వ్యాపారి దౌల్తాబాద్‌లో కొంత భూమిని లీజుకు తీసుకుని అందులో పత్తి పండిస్తున్నాడు. వచ్చిన దిగుబడిని స్థానిక పత్తి మిల్లుకు తరలించి గింజలను వేరు చేయిస్తున్నాడు. రైతులు, వ్యవసాయ అధికారులకు ఏమాత్రం అనుమానం రాకుండా బ్రాండెడ్ కంపెనీ లేబుళ్లతో ప్యాకింగ్ చేయిస్తున్నాడు. గుట్టుగా వాటిని మార్కెట్లోకి తరలించి రైతులకు అంటగడుతున్నాడు. ఇలా దౌల్తాబాద్ నుంచి షాబాద్‌కు గురువారం ఓ కారులో తరలిస్తున్న 220 ప్యాకెట్ల (100 కిలోలు)ను ఎస్‌ఓటీ పోలీసులు పట్టుకున్నారు. చందనవెల్లి శివారులో 23 బ్యాగుల్లో (1,150 కిలోలు) నిల్వ ఉంచిన విత్తనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ కేంద్రంగా రూ.1.16 లక్షల విలువ చేసే కూరగాయల విత్తనాలను ఇటీవల అధికారులు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా వ్యవసాయ అధికారులు, ఎస్‌ఓటీ పోలీసులు ఈ నకిలీ విత్తనాల సరఫరాపై గట్టినిఘా పెట్టినా.. మార్కెట్లో వీటి బెడద మాత్రం తప్పడం లేదు. సరిహద్దు రాష్ట్రాల నుంచి దిగుమతి అవుతున్న ఈ నకిలీ విత్తనాల దందా జిల్లాలోని షాబాద్, అబ్దుల్లాపూర్‌మెట్, చేవెళ్ల, షాద్‌నగర్, చేవెళ్ల, ఆమనగల్లు కేంద్రంగా కొనసాగుతోంది.

ఏజెంట్లను నియమించుకుని..

జిల్లా వ్యాప్తంగా 1,98,348 ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగవుతుండగా, దీనిలో మెజార్టీ భాగం 1,35,193 ఎకరాల్లో పత్తి పండిస్తున్నారు. 2023లో సాగు మరింత పెరిగే అవకాశం ఉంది. క్వింటాల్ ధర రూ.7వేలకు పైగా పలుకుతుండటమే ఇందుకు కారణం. చీడపీడల బెడదను తట్టుకుంటూ.. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించే బీటీ -3 విత్తనాలను కొనుగోలు చేస్తున్నారు. రైతుల్లో ఉన్న ఈ బలహీనతను కొంతమంది వ్యాపారులు అవకాశంగా మలుచుకుంటున్నారు. ఇదే అదనుగా భావించి బ్రాండెడ్ లేబుళ్ల పక్కనే నకిలీ లేబుళ్లతో తయారు చేసిన ప్యాకెట్లను అంటగడుతున్నారు. గ్రామాలవారీగా ఏజెంట్లను నియమించుకుని సీజన్ ప్రారంభానికి ముందే రైతుల ఇళ్లకు చేరవేస్తున్నారు. మార్కెట్ ధర కంటే తక్కువకే ఏకంగా ఇంటి ముందుకే విత్తనాలు వస్తుండటంతో రైతులు కూడా ఏమీ ఆలోచించకుండా కొనుగోలు చేస్తున్నారు. తీరా పొలంలో విత్తిన తర్వాత మొలకెత్తకపోవడం, మొలకెత్తిన గింజలు ఏపుగా పెరిగి, ఆశించిన స్థాయిలో పూత, కాత, దిగుబడి లేకపోవడంతో మోసపోయామని తెలిసి లబోదిబోమంటున్నారు. కొంతమంది రైతులు ఆయా వ్యాపారులను నిలదీస్తుండగా.. కంపెనీలు తయారు చేసిన ప్యాకెట్లతో తమకు సంబంధంలేదని తప్పించుకుంటున్నారు.

నకిలీ విత్తన విక్రయదారులపై నమోదైన కేసులు

అంశం	2020	2021	2022
నమోదైన కేసులు	7	18	5
ఐపీసీ కేసులు	7	14	4
6ఏ కేసులు	–	02	1
పీడీ యాక్ట్	2	1	0
లూజ్ కాటన్ సీడ్స్	63 క్వింటాళ్లు	80.20 క్వింటాళ్లు	50.7 క్వింటాళ్లు
సీజ్ చేసిన ప్యాకెట్లు	1,078	869	–
ఇతర సీడ్స్	4.80 క్వింటాళ్లు	13.455 క్వింటాళ్లు	–
విలువ (రూ.)	108.273 లక్షలు	167.03 లక్షలు	75.71లక్షలు
అరెస్టయినవారు	11	20	8

ఉక్కుపాదం మోపుతున్నాం



2010 నుంచి ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 59 కేసులు నమోదు చేశాం. ప్రత్యేక టాస్క్‌ఫోర్సు కమిటీలను ఏర్పాటు చేసి, ఇతర జిల్లాల నుంచి దిగుమతి అవుతున్న నకిలీ విత్తనాలను పట్టుకుంటున్నాం. లైసెన్స్ లేని వ్యాపారులపై చర్యలు తీసుకుంటున్నాం. తక్కువ ధరకు వస్తున్నాయని రైతులు కొనుగోలు చేసి మోసపోవద్దు. బ్రాండెడ్ కంపెనీలు, బార్‌కోడ్ ఉన్న సీడ్స్‌ను మాత్రమే కొనుగోలు చేయాలి. విత్తనాలు కొనుగోలు చేసిన తర్వాత ఆయా వ్యాపారుల నుంచి విధిగా బిల్లులు తీసుకోవాలి.

– గీతారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి

క్రీడలకు ప్రాధాన్యం

- బ్రీవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నగేష్
- రాష్ట్రస్థాయి సీఎం కప్ షురూ

హుడాకాంప్లెక్స్: ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని బ్రీవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నగేష్ అన్నారు. సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న సీఎం కప్-2023 రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను ఆదివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చదువు, క్రీడలు రెండుకళ్లలాంటివని పేర్కొన్నారు. వాలీబాల్, కబడ్డీ, జిమ్నాస్టిక్స్ విభాగాల్లో 33 జిల్లాల నుంచి మొత్తం 1,334 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఈ నెల 28 నుంచి 31వ తేదీ వరకు నాలుగురోజుల పాటు పోటీలు జరుగనున్నాయి. కార్యక్రమంలో ఒలింపిక్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్ యాదవ్, అంతర్జాతీయ క్రీడాకారులు డీసీపీ వేణుగోపాల్, మద్ది మహేందర్‌రెడ్డి, హయత్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మారుతీ దివాకర్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు మద్ది కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తొలిరోజు విజేతలు వీరే..

వాలీబాల్ (పురుషుల విభాగం): రంగారెడ్డి-వనపర్తి జిల్లా జట్లు తలపడగా రంగారెడ్డి జిల్లా విజేతగా నిలిచింది. కొమురంభీం- సిద్దిపేట జిల్లాల్లో కొమురంభీం జట్టు విజేతగా, మహబూబ్‌నగర్-భూపాలపల్లిలో మహబూబ్‌నగర్ జట్టు విజేతగా, నిజామాబాద్-భువనగిరి జిల్లా జట్లు తలపడగా నిజామాబాద్ జట్టు విజేతగా, వికారాబాద్-ఖమ్మం జట్లు తలపడగా ఖమ్మం జిల్లా విజేతగా నిలిచింది.

వాలీబాల్ (మహిళల విభాగం): ఆసిఫాబాద్-నల్లగొండ జట్లు తలపడగా నల్లగొండ విజేతగా, నిజామాబాద్- భూపాలపల్లి జిల్లాల్లో నిజామాబాద్ జట్టు విజేతగా, వరంగల్- సూర్యాపేట జిల్లాలు తలపడగా వరంగల్ జట్టు గెలుపొందింది. హైదరాబాద్- హనుమకొండ జిల్లాల్లో హైదరాబాద్ జట్టు విజయం సాధించింది.

కబడ్డీ (మహిళల విభాగం): నల్లగొండ-జగిత్యాల జట్లు తలపడగా నల్లగొండ విజేతగా, సూర్యాపేట-సంగారెడ్డిలో సూర్యాపేట విజేతగా, జనగాం-కరీంనగర్ జట్లలో జనగాం విజేతగా, రంగారెడ్డి-గద్వాలలో రంగారెడ్డి జట్టు విజేతగా, హనుమకొండ-సిద్దిపేట జిల్లాల్లో సిద్దిపేట జిల్లా విజేతగా, ఖమ్మం-మెదక్ జిల్లాల్లో మెదక్ జట్టు విజయం సాధించింది.

కబడ్డీ (పురుషుల విభాగం): గద్వాల-నిర్మల్ జిల్లాల్లో గద్వాల జట్టు, రంగారెడ్డి-పెద్దపల్లి జిల్లాల్లో రంగారెడ్డి జిల్లా జట్టు, నల్లగొండ-భూపాలపల్లి జట్లలో నల్లగొండ జట్టు విజేతగా, మేడ్చల్-మహబూబ్‌నగర్ జిల్లాల్లో మేడ్చల్ జట్టు, సూర్యాపేట-మహబూబ్‌నగర్ జట్లలో సూర్యాపేట విజయం సాధించింది.

దరఖాస్తుల ఆహ్వానం

మొయినాబాద్: సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక నియామకాల భర్తీకి గౌరవ వేతనంపై అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రంగారెడ్డి, హైదరాబాద్ ప్రాంతీయ సమన్వయాధికారి శారద ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. చిలుకూరు గురుకులంలో ఫిజిక్స్ ఒక పోస్టు, నార్సింగి గురుకులంలో ఫిజిక్స్ ఒక పోస్టు, గొలిదొడ్డి గురుకులంలో గణితం 2 పోస్టులు, ఫిజిక్స్ 2 పోస్టులు, కెమిస్ట్రీ 3 పోస్టులు, జువాలజీ ఒక పోస్టు ఖాళీగా ఉన్నాయన్నారు. ఆయా సబ్జెక్టుల్లో పోస్టుగాడ్యుయేషన్ చేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అభ్యర్థులకు ఐఐటీ, నీట్ పరీక్షల శిక్షణలో పదేళ్ల అనుభవం, ప్రశ్నపత్రాలు తయారు చేసే అనుభవం ఉండాలన్నారు. ఎంపికైన అభ్యర్థులు కనీసం రెండేళ్లు పని చేయడానికి ఒప్పందపత్రం రాసివ్వాలన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు జూన్ 3న గొలిదొడ్డి గురుకులంలో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు.

విద్యాశాఖకు ఫైర్ సర్వీస్ లింక్

- ఎన్‌ఓసీల వెరిఫికేషన్‌లో జాప్యం నివారణకే ..
- ఆ సిబ్బందికి శిక్షణ ఇవ్వడానికి సన్నాహాలు
- విద్యా సంవత్సరం ప్రారంభం నేపథ్యంలో కీలక నిర్ణయం తీసుకున్న అగ్నిమాపక శాఖ డీజీ



సాక్షి, సిటీబ్యూరో: విద్యా సంస్థలకు సంబంధించిన నిరభ్యంతర పత్రాలు (ఎన్‌ఓసీ) క్రాస్ వెరిఫికేషన్ చేసుకోవడానికి ఆ శాఖ అధికారులకు మార్గం సుగమం కానుంది. ప్రస్తుతం ఉన్న విధానంతో జాప్యం జరుగుతుండటంతో అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ వై.నాగిరెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎన్‌ఓసీలకు సంబంధించి తమ వద్ద ఉండే డేటాబేస్‌కు సంబంధించిన లింకు ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌కు ఇవ్వనున్నారు. దీని వినియోగంపై వారికి ప్రాథమిక శిక్షణ కూడా ఇప్పించడానికి సన్నాహాలు చేస్తున్నారు.

ఆ భవనాలకు అగ్నిమాపక శాఖే..

ఏదైనా భవనాన్ని నిర్మించిన తర్వాత దాన్ని అందుబాటులోకి తెచ్చే ముందు ఫైర్ సేఫ్టీ మెజర్స్‌కు సంబంధించి ఎన్‌ఓసీ తీసుకోవడం అనివార్యం. 15 మీటర్ల లోపు ఎత్తున్న నివాస, 18 మీటర్ల లోపు ఉన్న వాణిజ్య భవనాలకు జీహెచ్‌ఎంసీ అధికారులే వీటిని జారీ చేస్తారు. ఈ ఎత్తు దాటితే ఎన్‌ఓసీ జారీ బాధ్యత అగ్నిమాపక శాఖకు వెళ్తుంది. గడిచిన కొన్నేళ్లుగా ఫైర్ సర్వీస్ అధికారులు రెండు దశల్లో వీటిని జారీ చేస్తున్నారు. భవన నిర్మాణం ప్రారంభానికి ముందు ప్రొవిజినల్, నిర్మాణం పూర్తయిన తర్వాత ఫైనల్ ఎన్‌ఓసీలను ఈ విభాగం జారీ చేస్తుంది. విద్యా సంస్థలకు సంబంధించిన భవనాల విషయంల ఈ నిబంధనలు మరింత కఠినంగా ఉన్నాయి. ఈ భవనాలు మొదటి అంతస్తుకు మించితే కచ్చితంగా అగ్నిమాపక శాఖ నుంచి ఎన్‌ఓసీ తీసుకుని ప్రతి యేటా రెన్యువల్ చేయించుకోవాలి.

రెండేళ్ల గడువు ముగియడంతో..

విద్యార్థుల భద్రత దృష్ట్యా ప్రభుత్వం రెండేళ్ల క్రితం ఫైర్ సేఫ్టీ మెజర్స్‌ను పూర్తి స్థాయిలో సవరించింది. నిబంధనలు కఠినతరం చేస్తూ అందుబాటులో ఉండాల్సిన ఉపకరణాల సంఖ్యనూ పెంచింది. వీటిని తక్షణం అమలు చేయాలంటూ విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అప్పటికే కరోనా, లాక్‌డౌన్ ప్రభావాలతో కుదేలైన విద్యా సంస్థల నిర్వాహకులు ప్రభుత్వాన్ని కొంత గడువు కోరారు. దీంతో రెండేళ్ల వరకు పాత నిబంధనలే వర్తిస్తాయని, ఆపై మాత్రం కచ్చితంగా సవరించిన మేరకు ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఉండాలని ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. ఈ గడువు ముగియడంతో త్వరలో ప్రారంభంకానున్న విద్యా సంవత్సరానికి ఆ శాఖ అధికారులు ఆయా సంస్థల అనుమతులు రెన్యువల్ కావాలంటే.. అగ్నిమాపక శాఖ నుంచి ఎన్‌ఓసీ తప్పనిసరి.

అవినాష్ కాలేజీ అనుభవంతో...

ఫైర్ సర్వీస్ అధికారుల నుంచి ఎన్‌ఓసీ ఉంటేనే విద్యాశాఖ నుంచి రెన్యువల్‌కు క్లియరెన్స్ వస్తుంది. తమకు వచ్చిన దరఖాస్తుల్లోని ఎన్‌ఓసీలను విద్యాశాఖ క్రాస్ వెరిఫికేషన్ చేయడం అత్యంత అరుదుగా మాత్రమే జరిగేది. బషీర్‌బాగ్‌లోని అవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్ వ్యవహారంతో అధికారులు అప్రమత్తమయ్యారు. విద్యా శాఖకు ఇచ్చిన రెన్యువల్ దరఖాస్తుతో ఈ కాలేజీ నిర్వాహకులు అగ్నిమాపక శాఖ జారీ చేసినట్లు నకిలీ ఎన్‌ఓసీ జత చేశారు. దీనిపై అనుమానం వచ్చిన ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ఫైర్ సర్వీసెస్‌కు లేఖ రాసింది. ఆ ఎన్‌ఓసీపై ఉన్న నంబర్ ఆధారంగా తమ డేటాబేస్‌లో తనిఖీ చేసిన అగ్నిమాపక శాఖ అధికారులు అది నకిలీదిగా తేల్చారు. దీనిపై ముషీరాబాద్ ఫైర్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఇచ్చిన ఫిర్యాదుతో నారాయణగూడ పోలీసుస్టేషన్‌లో అవినాష్ కాలేజీపై ఈనెల 22న క్రిమినల్ కేసు నమోదైంది. ఈ వ్యవహారాన్ని పరిగణనలోకి తీసుకున్న అధికారులు దాదాపు ప్రతి ఎన్‌ఓసీనీ క్రాస్ వెరిఫికేషన్ చేయాలని నిర్ణయించారు.

డీజిల్ బస్సుకు బైబై

- 1000 డీజిల్ బస్సులు తుక్కు జాబితాలోకి
- వచ్చే నెలలో ఎలక్ట్రిక్ బస్సులు
- దశలవారీగా అందుబాటులోకి వెయ్యి..
- నగర శివార్ల నుంచి నేరుగా ఐటీ కారిడార్‌లకు
- త్వరలో రెండు మార్గాల్లో 10 డబుల్ డెక్కర్‌లు



సాక్షి, సిటీబ్యూరో: ఆర్టీసీ డీజిల్ బస్సులు ఇక తుక్కు జాబితాలో చేరనున్నాయి. ఏళ్ల తరబడి లక్షల కొద్దీ కిలోమీటర్లు తిరిగిన కాలం చెల్లిన బస్సులను వదిలించుకొనేందుకు ఆర్టీసీ సన్నద్ధమైంది. వీటి స్థానంలో అధునాతన ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి రానున్నాయి. కొద్దిరోజుల క్రితమే హైదరాబాద్ నుంచి విజయవాడతో పాటు పలు జిల్లా కేంద్రాలకు ఈ- గరుడ పేరుతో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే జూన్ నుంచి దశలవారీగా ఈ ఏడాది చివరి నాటికి వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులను నగరంలో ప్రవేశపెట్టనున్నారు. ప్రస్తుతం ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ జోన్‌లోని 28 డిపోల్లో సుమారు 2500 బస్సులు ఉన్నాయి. పర్యావరణ పరిరక్షణ చర్యల్లో భాగంగా ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్యను పెంచి క్రమంగా డీజిల్ బస్సుల వినియోగాన్ని తగ్గించనున్నట్లు అధికారులు తెలిపారు. 'ఈ సంవత్సరం వెయ్యి డీజిల్ బస్సులను తొలగించడంతో పాటు వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తెస్తాం. ఇలా ప్రతి సంవత్సరం డీజిల్ బస్సుల స్థానంలో పర్యావరణహితమైన బస్సులను ప్రవేశపెట్టాలని నిర్ణయించాం' ఆర్టీసీ ఉన్నతాధికారి ఒకరు చెప్పారు.

ఐటీ కారిడార్‌లకు పరుగులు..

నగరంలో మెట్రో అందుబాటులోకి వచ్చిన తర్వాత సిటీ బస్సుల వినియోగం గణనీయంగా తగ్గింది. అదే సమయంలో నగర శివార్లలో బస్సుల అవసరం బాగా పెరిగింది. ఔటర్‌ను దాటి సిటీ విస్తరించింది. ఐటీ ఉద్యోగులు, సాఫ్ట్‌వేర్, తదితర రంగాలకు చెందిన ప్రజలు కూడా శివార్లకు తరలివెళ్తున్నారు. చాలామంది నగరంలోని ఐటీ సంస్థల్లో విధులు నిర్వహిస్తున్నప్పటికీ శివార్లలో నివాసం ఉండడంతో రవాణా సదుపాయం సవాల్‌గానే మారింది. దీంతో జూన్ నుంచి ప్రవేశపెట్టనున్న ఎలక్ట్రిక్ బస్సులను నగర శివార్ల నుంచి ఐటీ కారిడార్‌లకు నడపాలని అధికారులు భావిస్తున్నారు. తొలివిడత 28 బస్సులు అందుబాటులోకి రానున్నాయి. కంటోన్మెంట్ డిపో నుంచి వీటిని నిర్వహిస్తారు. ఈ బస్సులు సికింద్రాబాద్ నుంచి మణికొండ, ఇబ్రహీంపట్నం, దిల్‌సుఖ్‌నగర్‌లకు రాకపోకలు సాగిస్తాయి. జూలైలో మరో 32 బస్సులను ప్రవేశపెట్టనున్నారు. ఈ బస్సులు బాచుపల్లి నుంచి వేవ్‌రాక్, ప్రగతినగర్, బీహెచ్‌ఈఎల్, పటాన్‌చెరు తదితర ప్రాంతాల నుంచి ఐటీ కారిడార్‌లకు నడవనున్నారు.

కోఠి– పటాన్‌చెరు డబుల్ డెక్కర్..

మరో రెండు నెలల్లో ప్రవేశపెట్టనున్న 10 డబుల్ డెక్కర్ బస్సులను కోఠి- పటాన్‌చెరుల మధ్య రెండు మార్గాల్లో నడిపేందుకు రూట్‌ను ఖరారు చేశారు. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉన్న కోఠి-పటాన్‌చెరు (218), కోఠి- పటాన్‌చెరు (222) రూట్‌లలో ఈ బస్సులు నడుస్తాయి. ఈ మార్గాల్లో డబుల్ డెక్కర్ బస్సులను నడిపేందుకు పెద్దగా ఆటంకాలు లేకపోవడంతో పాటు ఎక్కువ మంది ప్రయాణికులను ఆకట్టుకొనేందుకు అవకాశం ఉండడంతో ప్రస్తుతానికి ఈ రెండు మార్గాలను ఎంపిక చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

చల్లబడిన సన్‌డే

సాక్షి, సిటీబ్యూరో: మహానగరంలో ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారింది. ఉదయం నుంచి భానుడి వేడితో అల్లాడిన నగరవాసులకు చిరుజల్లులు పలకరించి ఉపశమనం కలిగించాయి. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, మాదాపూర్, కూకట్‌పల్లి, అమీర్‌పేట్, ఖైరతాబాద్, కేపీహెచ్‌బీ, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్ పలు ప్రాంతాల్లో ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మరో రెండు రోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది.

పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

మహానగరంలో వారం రోజులుగా గరిష్ట ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఆదివారం సగటు గరిష్ట ఉష్ణోగ్రత 39.4 డిగ్రీలు నమోదు కాగా, గచ్చిబౌలిలో 40.3 డిగ్రీలు దాటింది. ఆసిఫ్‌నగర్, కిషన్‌బాగ్, మోండామార్కెట్, విఠల్‌వాడి 39.9 డిగ్రీలు, బీహెచ్‌ఈఎల్ 39.8, ఉప్పల్ మారుతీనగర్, కుత్బుల్లాపూర్‌లో 39.6, బండ్లగూడ, పటాన్‌చెరు, కంచన్‌బాగ్, బండ్లగూడ, మల్కాజిగిరి 39.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రాబోయే 3 రోజులు గరిష్ట (పగటి) ఉష్ణోగ్రతలు 40 నుంచి 43 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ పేర్కొంది.

పెళ్లి రోజే విషాదం



సంజయ్ జాడకోసం గాలిస్తున్న ఫైర్ సిబ్బంది, పోలీసులు



సంజయ్ (ఫైల్)

- కోనేరులో స్నానానికి వెళ్లిన వ్యక్తి గల్లంతు
- గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు

కడ్తాల్: పెళ్లి రోజున కుటుంబంతో దైవదర్శనానికి వెళ్లారు. బంధువులతో కలిసి కోనేరులో ఈత కొడుతున్న వ్యక్తి ఒక్కసారిగా నీటమునిగి గల్లంతయ్యాడు. ఈ విషాదకర ఘటన ఆదివారం మైసిగండి శివరామాలయం కోనేరులో చోటు చేసుకుంది. పోలీసులు గజఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. చీకటిపడడంతో సోమవారం ఉదయం ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందంతో గాలింపు చర్యలు చేపట్టనున్నారు. పోలీసులు స్థానికులు తెలిపిన ప్రకారం.. నగరంలోని శాలిబండ ప్రాంతానికి చెందిన సంజయ్(38) పెళ్లిరోజు కావడంతో ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి మైసిగండి మైసమ్మ తల్లి దర్శనానికి వచ్చారు. అనంతరం కుటుంబ సభ్యులు మైసిగండి శివ రామాలయాల ఆవరణలో ఉన్న కోనేరు వద్దకు వెళ్లారు. బంధువులతో కలిసి ఈత కొడుతున్న క్రమంలో సంజయ్ ఒక్కసారి నీటమునిగి కనిపించకుండా పోయాడు. ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు, బంధువులు ఆలయ నిర్వాహకులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు, మహేశ్వరం అగ్నిమాపక సిబ్బందికి ఘటనాస్థలికి చేరుకుని గజ ఈతగాళ్లతో కలిసి గంటల తరబడి గాలింపు చర్యలు చేపట్టినా ఫలితం లభించలేదు. చీకటిపడడంతో గాలింపు చర్యలు నిలిపివేశారు. సోమవారం ఉదయం తిరిగి చేపడుతామని పోలీసు అధికారులు చెప్పారు. ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాన్ని రప్పించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కళ్ల ముందే సంజయ్ నీట మునిగి కన్పించకుండా పోవడంతో భార్య ప్రియ, కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. మైసిగండి శివాలయ రామాలయాల ఆవరణలో కోనేరులో ప్రతీ ఏడాది ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నా నిర్వాహకులు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కంచె ఏర్పాటు చేసి రక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

PUBLIC NOTICE

General public are here by informed that the my client **Sri.Kadari Anjaiah S/o: Rangaiah**, Aged: 35 years, Occp: Business R/o: 3-86, Mallapur Village, Balapur Mandal, Ranga Reddy District-500005 has entered in Memorandum of Understanding/ Agreement dated: 20-4-2023 with
1) Sri. Yenkatla @ Ramanolla Narsimha Reddy, S/o: Ramreddy,
2) Smt.Kudumula Santosha, W/o: Kudumula Bal Reddy,
3) Smt Poreddy Soujanya, W/o:Poreddy Gopal Reddy,
4) Sri.Yenkatala @ Ramanolla Prakash Reddy, S/o: Ram Reddy,
5) Smt M.Radhika, W/o: M. Anji Reddy, D/o: Prakash Reddy.
6) Sri.Ramannagiri Mounika, W/o: Reddygari Raghavender Reddy, D/o: Prakash Reddy.

Who are the owners and possessors of agricultural land in Sy.No.60/AA/1/1 Admeasuring Acers 0-04 guntas situated at Mokilla Village, Shankarpally Mandal Ranga Reddy District for clearance of dispute and mutation in Revenue Records as such the general public are cautioned not to deal in respect of the above said property with any third party, despite the public notice if any one proceeds the same is at their own risk, cost and consequences.

Sd/- Mr. M.Arvind,
Mr. Anjan Kumar, Advocates.
3-4-775 Tulja Bhavan, Kachiguda
Hyderabad-27. Cell : 7981530160

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

రాజేంద్రనగర్: గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో గుర్తుతెలియని మహిళ మృతి చెందిన ఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ఆరాంఘర్ నుంచి అత్తాపూర్ వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం తెల్లవారుజామున 3.30 గంటల ప్రాంతంలో పీవీ నర్సింహరావు ఎక్స్‌ప్రెస్‌వే 280 పిల్లర్ వద్ద రోడ్డు దాటుతున్న మహిళలను ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్ర గాయాలకు గురైన మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. ప్రమాదం జరిగిన వెంటనే వాహనాదారుడు తన వాహనాన్ని ఆపకుండా అలాగే వెళ్లిపోయాడు. మహిళకు సంబంధించిన వివరాలు లభించకపోవడంతో గుర్తుతెలియని మహిళగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలికి సంబంధించిన కుటుంబ సభ్యులు ఎవరైనా ఉంటే రాజేంద్రనగర్ పోలీసులను గానీ ఉస్మానియా మార్చురీ సిబ్బందిని గానీ సంప్రదించాలని పోలీసులు కోరారు.

సాగుబడికి కొత్త ఒరవడి

భూమి లక్షణాలు, వాతావరణ పరిస్థితులు, సాగునీటి వసతికి అనుగుణంగా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఇందుకు ముందస్తుగా అవగాహన కల్పించి వినూత్న పద్ధతుల్లో సాగు చేసేందుకు రైతులను ప్రోత్సహిస్తున్నారు.

వ్యవసాయ రంగంలో మార్పులు

- వినూత్న పద్ధతులకు శ్రీకారం చుట్టిన అధికారులు

షాబాద్: వ్యవసాయశాఖ సాగులో వినూత్న పద్ధతులకు శ్రీకారం చుట్టింది. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తూ, నేల ఆరోగ్యం మెరుగుపర్చి, పంట దిగుబడి పెంచుతూ సుస్థిర వ్యవసాయం లక్ష్యంగా అడుగులు వేసేందుకు సిద్ధమైంది. ఈ వానాకాలం నుంచే నూతన పద్ధతులు అమలు చేసేందుకు నిర్ణయించింది. రైతులను పచ్చిరొట్ట ఎరువుల వినియోగం వైపు ప్రోత్సహించడం, నేలలో వృథాగా పోతున్న భాస్వరాన్ని మొక్కలకు అందించే బ్యాక్టీరియాను వాడడం, ఎరువులు ఒకేసారి కాకుండా పలు దఫాలుగా వినియోగించి అధిక దిగుబడులు సాధించడం, సుస్థిర వ్యవసాయ కోసం సమీకృత పోషకాల నిర్వహణ, వరి సాగును తగ్గించి పత్తి, కంది పంటలను ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలను ఈ వానాకాలంలో వ్యవసాయ శాఖ నుంచి అమలు చేయనున్నారు. ఈ వినూత్న పద్ధతులపై క్షేత్రస్థాయిలో రైతు వేదికల్లో సదస్సులు నిర్వహించి రైతులకు వానాకాలం ప్రత్యేక ప్రణాళికపై వ్యవసాయశాఖ అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. వరి విత్తనాలు నేరుగా వెదజల్లే పద్ధతిలో సాగు చేయడం, పాస్పరస్ సోలుబుల్సింగ్ బ్యాక్టీరియా వినియోగం, ఒకరైతు కనీసం అర ఎకరంలోనైనా భాస్వరం మొక్కలు అందించే బ్యాక్టీరియా వాడేలా ప్రోత్సహించడం, పచ్చిరొట్ట ఎరువు సాగు, పలు దఫాలుగా యూరియా వాడేలా ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి చూస్తారు. పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి క్షేత్ర ప్రదర్శన విధులు నిర్వహించాల్సి ఉంటుంది.



ముద్దెంగూడలో నూతన విధానంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు (ఫైల్)

దశలవారీగా యూరియా వాడకం

యూరియాను ఎక్కువ మోతాదులో ఒకేసారి వేయడంతో పంట ఏపుగా పెరుగుతుందనేది రైతుల అపోహ. యూరియాను (నత్రజనిని) పంటకు ఒకేసారి వేయకుండా పలు దఫాలుగా వేయడం ద్వారా ఉపయోగం ఉంటుంది. ఈ అంశాన్ని సైతం వ్యవసాయ ప్రణాళికలో చేర్చారు. గ్రామాల్లో ప్రదర్శన క్షేత్రాలు ఎంపిక చేసి రైతులచే అమలు చేయించడం ద్వారా ఎరువుల వినియోగంపై ప్రత్యక్షంగా అవగాహన కల్పిస్తారు. అధిక దిగుబడి సాధించేందుకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది.

వరిలో వెదజల్లే పద్ధతి

కూలీల కొరతను అధిగమించేందుకు వరిలో నేరుగా వెదజల్లే పద్ధతిలో సాగులో ప్రోత్సహించనున్నారు. ఈ పద్ధతిలో వరి సాగు చేయడం ద్వారా ఖర్చు తగ్గనుంది. కూలీలతో పని ఉండదు. వేసవిలో మొదలయ్యే వర్షాలను సద్వినియోగం చేసుకోవచ్చు. సకాలంలో వరి విత్తుకోవచ్చు. ఈ పద్ధతిలో వారం నుంచి పది రోజుల ముందుగానే పంట కోతకు వస్తుంది. రెండో పంటను ముందుగా సాగు చేసుకోవచ్చు. 25 నుంచి 30శాతం నీటి సంరక్షణ, ఎకరాకు రూ.7నుంచి రూ.8వేల వరకు ఖర్చు ఆదా అవుతుంది.

బ్యాక్టీరియా వినియోగం

సాగు ఖర్చు తగ్గించడంలో నేలలో వృథాగాపోతున్న భాస్వరాన్ని మొక్కలకు అందించి, నేలభౌతిక లక్షణాల పునరుద్ధరణకు వ్యవసాయ శాఖ బ్యాక్టీరియా వినియోగాన్ని ముందుకు తీసుకువచ్చింది. పాస్పరస్ సోలుబుల్సింగ్ బ్యాక్టీరియా బహిరంగ మార్కెట్‌లో సులువుగా లభిస్తుంది. పంట ఎదుగుదలకు రైతులు డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులు వాడతారు. భాస్వరాన్ని కరిగించి పంటకు అందించే సహజ సామర్థ్యం కలిగి ఉంటుంది. పాస్పరస్ సోలుబుల్సింగ్ బ్యాక్టీరియాను వర్తింపజేయడం ద్వారా ఒక హెక్టార్‌కు ఒక డీఏపీ బస్తా ఎరువును ప్రభావితం చేయవచ్చు. ఈ అంశంపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు ప్రదర్శన క్షేత్రాలు నిర్వహించనున్నారు.

పచ్చిరొట్ట ఎరువులను ప్రోత్సహించడం

నేల ఆరోగ్యాన్ని కాపాడేందుకు పచ్చిరొట్ట ఎరువులను ప్రోత్సహించడం ఈ ఏడాది వానాకాలం ప్రణాళికలో ముఖ్య అంశం. విచ్చలవిడిగా వాడుతున్న రసాయనిక ఎరువులతో నేల ఆరోగ్యం దెబ్బతింటుంది. నేలను కాపాడేందుకు పెద్ద ఎత్తున పచ్చిరొట్ట ఎరువులను ప్రోత్సహించాలని లక్ష్యంగా వ్యవసాయశాఖ కార్యాచరణను అమలు చేయనుంది. సేంద్రియ పదార్థం మట్టిని జోడించబడుతుంది.

ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సాహం

వరి పంట సాగును తగ్గించడం ద్వారా కంది, పత్తి సాగును ప్రోత్సహించడం వానాకాలం ప్రణాళికలో రూపొందించారు. మార్కెట్‌లో డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని రైతులకు లాభదాయకమైన కంది, పత్తి సాగు పెంపునకు రైతులను ప్రోత్సహించనున్నారు. ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించేందుకు ప్రదర్శన క్షేత్రాల నిర్వహణ, పోస్టర్లు, కరపత్రాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించడంతో పాటు రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నారు.

అవగాహన కల్పించాలి



వ్యవసాయంలో పెట్టుబడి తగ్గి, దిగుబడి పెరిగేందుకు నూతన పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. దీనివల్ల కల్తీలేని ఆరోగ్యకరమైన పంటలు పండించవచ్చు. భూసారం పెరుగుతుంది.

– రాపోల్ నర్సింహులు, రైతు, మల్లారెడ్డిగూడ

రైతుకు మేలు



రైతులు పెట్టుబడిని తగ్గించి నాణ్యమైన అధిక దిగుబడి సాధించాలనే లక్ష్యంతో వినూత్న వ్యవసాయ పద్ధతులను అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే గ్రామాల్లో రైతులకు నూతన వ్యవసాయ విధానంపై అవగాహన కల్పిస్తున్నాం. పచ్చిరొట్ట విత్తనాలను రాయితీతో అందించేందుకు సిద్ధంగా ఉంచాం. రైతులు, వ్యవసాయశాఖ అధికారులు సూచనలు, సలహాలు పాటిస్తూ అధునాతన పద్ధతులో వ్యవసాయం చేస్తే మరింత ఆర్థికాభివృద్ధి సాధించవచ్చు.

– గీతారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి

కిడ్నాప్ చేశారా.. ఇన్సూరెన్స్ కోసమా..?

మంటల్లో దగ్ధమైన కారు



కొందుర్గు: గుర్తు తెలియని కారు దగ్ధమైన ఘటన జిల్లేడ్ చౌదరిగూడ మండలం పెద్దఎల్కిచర్ల శివారులో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన ప్రకారం.. జిల్లా పరిధిలోని పెద్దఎల్కిచర్ల, వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాయిత్‌పూర్ గ్రామాల మధ్య దట్టమైన అడవి ఉంది. ఆదివారం ఉదయం పెట్రోలింగ్ విధుల్లో ఉన్న అజహార్ అడవిలోని కల్వర్టు పక్కన కారు దగ్ధమవుతున్నట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్‌ఐ సక్రమ్ ఘటనాస్థలికి వెళ్లి పరిశీలించారు. శనివారం అర్ధరాత్రి ఓ కారు పెద్దఎల్కిచర్ల మీదుగా ముజాయిత్‌పూర్ వెళ్లినట్లు స్థానికులు చెబుతున్నారు. ఎవరినైనా కిడ్నాప్ చేశారా..? ఇన్సూరెన్స్ డబ్బుల కోసం తగులబెట్టారా అని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కారు చేస్ నెంబర్ ఆధారంగా పరిశీలించగా అఖిలేష్‌రెడ్డి పేరున రిజిస్ట్రేషన్ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కేసు దర్యాప్తులో ఉంది.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి



నర్సింలు(ఫైల్)

షాద్‌నగర్‌రూరల్: మండల పరిధిలోని కమ్మదనం గ్రామ శివారులో నూర్ కళాశాల వద్ద శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఫరూఖ్‌నగర్ మండలం వెలిజర్ల గ్రామానికి చెందిన అమీర్‌పేట చెన్నయ్యగౌడ్, మార్గని నర్సింలు(65) ద్విచక్రవాహనం పై శనివారం రాత్రి కమ్మదనం గ్రామానికి వెళ్తున్నారు. నూర్ కళాశాల వద్ద ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని కారు వీరి బైక్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిని చికిత్స నిమిత్తం షాద్‌నగర్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ నర్సింలు శనివారం అర్ధరాత్రి మృతి చెందాడని.. చెన్నయ్యగౌడ్ పరిస్థితి విషమంగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు.

సురవరం రచనలతో సామాజిక చైతన్యం



మాట్లాడుతున్న కవులు

అనంతగిరి: సురవరం ప్రతాప్‌రెడ్డి తన రచనలతో సామాజిక చైతన్యానికి కృషి చేశారని అనంత సాహితి సాంస్కృతిక వేదిక జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్రవారి అన్నారు. ఆదివారం వికారాబాద్‌లో సురవరం జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురవరం తెలంగాణ వరమని, తొలి తెలుగు వైతాళికుడని అన్నారు. కవిగా, రచయితగా, పరిశోధకునిగా పత్రికా సంపాదకునిగా ఆయన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో కవులు బందెప్పగౌడ్, విశ్వనాథం, కొండా వెంకటవీరారెడ్డి, దివాకరశాస్త్రి, రాజు, నవీన్, నర్సింహులు, లాల్‌రెడ్డి, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

- 14 మంది పేకాటరాయుళ్ల అరెస్ట్
- 4 కార్లు, 6 బైక్‌లు,13 సెల్‌ఫోన్లు, రూ.1.38లక్షల నగదు స్వాధీనం



పోలీసుల దాడిలో పట్టుబడిన నగదు, సెల్‌ఫోన్లు

చేవెళ్ల: గుట్టుచప్పుడుకాకుండా పేకాడుతున్న 14 మందిని శనివారం రాత్రి ఎస్‌ఓటీ పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటన చేవెళ్ల పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ వెంకటేశ్వర్లు తెలిపిన ప్రకారం.. గ్రామ సమీపంలోని మల్కాపూర్ రోడ్డులోని ఓ వెంచర్ వద్ద వాచ్‌మెన్ రూంలో పేకాడుతున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో వారు స్థానిక పోలీసులతో కలిసి పేకాట స్థావరంపై దాడి చేశారు. ఈ సమయంలో అక్కడ 14మంది పేకాడుతూ పట్టుబడ్డారు. వారి వద్ద నుంచి 1లక్ష 38వేల 650రూపాయల నగదు, 13 సెల్ ఫోన్లు, నాలుగు కార్లు, ఆరు బైక్‌లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో చేవెళ్లకు చెందిన ఎం.అనంతరాములు, ఎం.శ్రీనివాస్, ఎస్.కృష్ణారెడ్డి, కె.రాంచంద్రయ్య, కె.దుర్గాప్రసాద్, జి.నర్సింహ, ఎ.ప్రశాంత్‌రెడ్డి, జయసింహారెడ్డి, ఖానాపూర్‌కు చెందిన సి.వెంకట్, వై.రవీందర్, దామరగిద్దకు చెందిన పి.మల్లేశ్, సన్‌సిటీకి చెందిన కె.శివరాజ్, కిషన్‌బాగ్‌కు చెందిన అబ్దుల్ ముజీబ్, గొల్లగూడకు చెందిన ఎం.నర్సింహ ఉన్నారు. వీరిని సోమవారం రిమాండ్‌కు తరలిస్తామని సీఐ తెలిపారు.

పేదలకు అండగా కాంగ్రెస్



పాండు దంపతులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న మల్‌రెడ్డి రంగారెడ్డి

- తెలంగాణ ఇచ్చింది సోనియాగాంధీ
- టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం: పేదలకు అండగా కాంగ్రెస్ ఉంటుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభలో పట్టణానికి చెందిన సుబ్బురి పాండు దంపతులను, ఆయన అనుచరులను కాంగ్రెస్ కండువా కప్పి మల్‌రెడ్డి రంగారెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి మాట్లాడుతూ.. పేదల అభ్యున్నతికి కాంగ్రెస్ ఎంతో కృషిచేసిందన్నారు. సోనియాగాంధీ బడుగులు అన్యాయానికి గురవుతున్నారని ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిందన్నారు. వచ్చిన తెలంగాణలో సీఎం కేసీఆర్ గద్దెనెక్కి పేదలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేదలకు ఇళ్లు, పింఛన్లు, పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని గుర్తు చేశారు. ఇందిరమ్మ హయాంలో పేదలకు పంపిణీ చేసిన వందలాది ఎకరాలను కేసీఆర్ ప్రభుత్వం లాక్కుంటుందని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గురునాథ్‌రెడ్డి, ఈసీ శేఖర్‌గౌడ్, మంగ, మమత, ఆనంద్, దాసు, వీరేశ్ కుమార్, రవి, పాండురంగారెడ్డి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్

మొయినాబాద్ రూరల్: విద్యార్థుల బలిదానాలను చూసి చలించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని టీపీసీసీ కార్యవర్గ సభ్యుడు షాబాద్ దర్శన్, గౌరీ సతీష్ అన్నారు. శనివారం మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో పార్టీ నాయకుడు నిరంజన్‌గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను ప్రజలకు వివరించారు. వచ్చిన తెలంగాణలో సీఎం కేసీఆర్ గద్దెనెక్కి ప్రజలను వంచిస్తున్నారని ఆరోపించారు. అనంతరం పార్టీ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఫిషర్‌మెన్ కార్యదర్శి మహేందర్‌ముదిరాజ్, టీపీసీసీ మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఖాజాపాషా, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిరంజన్‌గౌడ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు రియాజ్, పార్టీ సీనియర్ నాయకులు రవీందర్‌రెడ్డి, అంతిరెడ్డి, రాజుగౌడ్, భిక్షపతిముదిరాజ్, నక్కలపల్లి అంజి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ సభ్యులు

నక్కలపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా రవి, ఉపాధ్యక్షుడిగా రాజు, ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా నర్సింహులు, సహాయ కార్యదర్శిగా బుచ్చయ్య, కోశాధికారిగా రాజేశ్‌గౌడ్, కమిటీ సభ్యులను ఎన్నుకుని సన్మానించారు.

క్విజ్ పోటీల్లో యువత పాల్గొనాలి

- జూన్ 17లోపు పేర్లు నమోదు చేసుకోండి
- వికారాబాద్ డీసీసీ అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి

పరిగి: రాజీవ్‌గాంధీ క్విజ్ పోటీల్లో యువత పాల్గొనాలని వికారాబాద్ డీసీసీ అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి కోరారు. ఆదివారం మండల పరిధిలోని ఎర్రగడ్డపల్లి, సుల్తాన్‌పూర్, రంగంపల్లి, రూప్‌ఖాన్‌పేట్, సొండేపూర్‌తండా, ఇబ్రహీంపూర్, హర్యానాయక్‌తండా, గడిసింగాపూర్ గ్రామాల్లో యూత్ డిక్లరేషన్‌లో భాగంగా ఆన్‌లైన్ క్విజ్ పోటీల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. యువతకు ఆన్‌లైన్ పరీక్షపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 18న రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీలు నిర్వహిస్తామన్నారు. వచ్చే నెల 17లోపు క్విజ్‌లో పాల్గొనే వారు తమ పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. 16 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉన్న వారు అర్హులన్నారు. ఈ క్విజ్ పోటీల్లో గెలుపొందిన వారికి ల్యాప్‌టాప్, స్మార్ట్ ఫోన్లు, తదితర బహుమతులను అందిస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలోని నిరుద్యోగుల కోసం 2 లక్షల ఉద్యోగులను భర్తీ చేస్తామన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కోసం ప్రత్యేక కోర్సులను ఉచితంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని యువత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుకుంటోందని అన్నారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు లాల్‌కృష్ణ, పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డపల్లి కృష్ణ, కాంగ్రెస్ యువ నాయకులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

MOBILE EDUCATION
■ ఉచిత శిక్షణ: Mobile Repair Course C.C. Camera Govt. Quota 20 అడ్మిషన్లు ఉచితం+స్కాలర్‌షిప్ పొందండి. Sunday Classes కలవు. Hyd. Ph:9542606074 [H-781688]

Real Estate

FLAT FOR SALE
■ EAST HYDERABAD NEAR Infosys, Premium 3BHK Flats Gated Community Club House, Modern Amenities. Just Rs: 4699/- Per Sft Call: 9700554544. [H-780804]

HOUSE FOR SALE
■ Kukatpally Near Traffic Police Station G+4 Building 130 Yards, Rental Coming 1 Lakh Per Month. Ph: 9052825333. [H-793697]

LEASE / RENT
■ AMANGAL టౌన్ నందు అయ్యప్ప కొండ ఎదురుగా Hyd హైవే నందు 30x40 (1200 Sft) రెండు వైపులా హోర్డింగ్ అద్దెకు కలదు. సెల్: 7013662389 [J-434]
■ కడ్తాల్ లోని హైదరాబాద్ హైవే మెయిన్ రోడ్‌కి గల గ్రౌండ్ ఫ్లోర్ మరియు 1వ & 2వ అంతస్తుగల 4.500 Sft (G+2, 4.500 Sft) దుకాణములు అద్దెకు ఇవ్వబడును. సెల్ : 7013662389 (E&OE) [J-433]

PLOT FOR SALE
■ VJA బెంజిసర్కిల్‌కి 5 కి.మీ గన్నవరం, బందరు రోడ్డు, కంచికచర్ల దగ్గర శ్రీగంధం మొక్కలతో ఇళ్ళ ప్లాట్స్ చ॥గ॥ 1,900/- నుండి 17,500/- సంప్ర: 9603145395 [B-48]

■ HUDA Registered, 187 Sq. Yds. Open Plot For Sale. N/W Corner, 2 Sides Road @ Bolarum-Turkapally Road, Railway Employees Colony-Sec'bad. Ph:9346687627, 9059008666. [H-780855]

Services

■ రియల్ ఎస్టేట్ లో డిజిటల్ మార్కెటింగ్ తో లీడ్స్ తెప్పుకునే పద్ధతులను Digital BVR తో ప్రాక్టీస్ చేయండి. సులభమైన టెక్నిక్స్, నిపుణుల సపోర్ట్ అత్యుత్తమమైన డిజిటల్ మార్కెటింగ్ ప్రోగ్రాం ట్రైనింగ్ ఫోన్ : 9392479739 [H-797540]
■ త్రినేత్ర గోల్డ్: మీ బంగారం బ్యాంకులో గాని ఏ సంస్థలో వున్నా మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును.(స్పాట్‌క్యాష్) బంగారంపై అధికం లోన్ ఇవ్వబడును. ✆ 9389214214. [T-87]

ASTROLOGY
■ కేరళ మాంత్రిక సాయి స్వరూప జ్యోతిష్య ప.వి. అయ్యప్పన్ (స్త్రీ.పు) వశీకరణం, సంతాన, ఉద్యోగ, ప్రేమ వివాహం, సతి-పతి కలహం, ప్రేమలో మోసపోవడం ఏలాంటి గుప్త కష్టకర నిఘాడ సమస్యలకు శాశ్వత పరిష్కారం. సంప్ర॥ 9573677754 [Y-784263]

BUSINESS SERVICE
■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739 [H-797533]

BUSINESS OFFER
■ 200చ.గ. స్థలంలో నూతనంగా నిర్మించిన షెడ్డుతోపాటు ప్యాకింగ్ మిషనరీ, Raw మెటీరియల్స్ & ఫార్ములాతో రన్నింగ్ బిజినెస్ చేసుకొనుటకు 1కోటి 10లక్షలు అమ్మకమునకు కలదు. గండిమైసమ్మ Hyd. ఫోన్ : 7396798623 [H-781376]

PERSONAL CARE

OLD AGE HOME
■ మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులలో ఉన్నా వారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి. ECIL, Hyd. సంప్ర: 9949520296/7981467036/6281127224. [H-781623]

Wanted

■ Mega Walk-in-Interview Drive on 29th May, 50 స్థానాల్లో ఉద్యోగావకాశాలు, అర్హత:ఇంటర్, లేదా డిగ్రీ, వయస్సు: 30 ఏళ్లలోపు, జీతం: 20వేలు, చిరునామా: ప్లాట్ నెం. 109, శశాంక్ టవర్స్, 2వ అంతస్తు, ఉప్పల్ భగాయత్ లేఅవుట్, నాగోల్, ఉప్పల్ సంప్రదించండి. ఫోన్ : 8977861899. [HA-11215]
■ నల్లకుంట (అడిక్‌మెట్)లో గల మా ఆఫీస్ లో ఉద్యోగం చేయుటకు కంప్యూటర్ అనుభవము గల రిసెప్షనిస్ట్ (M/F) మరియు ఫీల్డ్ ఆఫీసర్ కావలెను. సంప్ర: 9701238229. [H-792885]
■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి+ భోజనం. జీ: 16K-18K, ఏజెంట్ కమిషన్ 6K. ఫోన్:9640258899, [H-793430]
■ అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్, ఫీల్డ్ ఆఫీసర్స్ & అకౌంటెంట్, RTC కార్గో అటెండర్స్ కావలెను. సంప్రదించండి: 9392663777, 9030001313, 9246663777 [HA-1334]
■ లిథియమ్ అర్బన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ బెంగుళూరు సిటీలో 4 వీలర్ డ్రైవర్స్ కావలెను జీతం - నెలకు రూ.19000 నుండి రూ.22000 + ఆరోగ్య బీమా + పిల్లల విద్య ప్రయోజనం. వివరాలకు 040-49170007 నంబర్‌కు కాల్ చేయండి ఇంటర్వ్యూ: 31, జూబ్లీ ఎన్‌క్లేవ్, మాదాపూర్, హైదరాబాద్, తెలంగాణ 500081 [QA-1083]

■ డైరెక్ట్ జాబ్ 18-50 సం.ల మహిళలు/మా కంపెనీ కొరకు వెంటనే కావలెను. ఉచిత వసతి+భోజనం+ జీతం: 16000-30000 వేల వరకు. స్పాట్ జాయినింగ్. ఫోన్: 9966310431. [H-781492]
■ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థకు ప్లాట్స్ మార్కెటింగ్‌కు ఇన్సూరెన్స్, చిట్స్, రిటైర్, VRS, టీచర్స్, గృహిణులు, టీమ్ లీడర్స్ కావలెను. ఫిక్స్‌డ్ జీతం+ సపోర్ట్ & ఫారెన్ ట్రిప్స్. ఫోన్: 7013794440. [HA-93473]
■ చందానగర్, కొండాపూర్, అమీర్‌పేట్, కూకట్‌పల్లి, షేక్‌పేట్ బ్రాంచిలో అర్జెంటుగా కొరియర్ సంస్థ World First నందు పనిచేయుటకు పరిసరప్రాంతాల పికప్ & డెలివరీ బాయ్స్ కావలెను. ఫోన్ : 7799994504 / 05 / 02. [H-781323]
■ ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684 [G-786361]
■ Wanted Sales men / Sales Girls for Om Sai krishna pearls and Jewellers Showroom Chapel Road, LB Stadium, Beside Assembly Metro Station Road, Pillar No. 1247, Khan Lateef Khan Estate, Hyd. Contact: 9959963307. [HA-02000]
■ Wanted Female Telecallers for Bank Purpose @ Panjagutta Q: Inter, Sal: 11k-15K + incentives. 9866197581. [H-797541]
■ Wanted Venu Indor Sales Executive Managers, Coustomer Care Executive with/without Experience Part/Full Time. Sal: 12K to 20K. Ph : 9160567379, 7674080266. [H-781213]
■ Wanted Male Campus principal, Male Academic Principal. Salary Upto: 35,000/-, Qualification: Degree, Age: 35 to 45Yrs. Experience: 3 to 5 Yrs. Experience in Educational or Any other sector. Job Location: Dilsukhnagar, Hyd. Contact: 9100069434, 9248733346 [G-4275]
■ Wanted Marketing incharges, Marketing Team Leaders, Class incharges, Admissions incharges, Female Hostel incharges. Salary : 10,000/- to 25,000/- Qualification: Any Degree, Age: 25 to 45Yrs. Job Location: Dilsukhnagar, Hyd. Contact: 8978180857, 9100069079 [G-4277]

FACULTY TEACHERS
■ Wanted Experienced Faculty to Handle 6th to 10th Mathematics, Biology and Physics Part-Time at Thurkayamjal. Ph: 8142339909. [HA-11206]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు — జోన్ సెంటర్స్

సాక్షి క్లాసిఫైడ్స్
3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి
హైదరాబాద్ సిటీ ఎడిషన్‌లో 5 ప్రకటనలకు రూ. 2280/- (4 లైన్లు). ప్రతి అదనపు లైనుకు రూ. 540/-
గమనిక: ఇకపై మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9010188892	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9010213322
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

వివరాలకు : 6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453